క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్స్

హాలియా : పట్టణానికి చెందిన ఫొటో గ్రాఫర్ శశి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఉమ్మడి అనుముల మండల ఫొటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి రూ.18వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనుముల మండల అధ్యక్షుడు నడ్డి మల్లేష్, జిల్లా కార్యదర్శి చవ్వా వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ, ఉపాధ్యక్షుడు నాగరాజు యాదవ్, కోశాధికారి లింగాల సైదులు, ప్రచార కార్యదర్శి రామాంజి, రవీందర్‌రెడ్డి, నిడమనూరు మండల మాజీ అధ్యక్షుడు వెంకన్న పాల్గొన్నారు.

నిరసన దీక్షను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న చంద్రమౌళి

దేవరకొండ : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేడు నిర్వహించనున్న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన దీక్షను విజయవంతం చేయాలని దేవరకొండ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు తాడిశెట్టి నరసింహా, అంకం చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఆదివారం దేవరకొండలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన గ్రాడ్యుటీ, కమిటేషన్, కరువు భత్యం రాబట్టుకోవాలన్నారు. అంతేగాకుండా రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్‌కార్డుపై అన్ని కార్పొరేట్ ఆస్పత్రిలో ఉచిత వైద్య సదుపాయం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు, తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

డిండి : మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా హనుమాండ్ల కేశవులు, ఉపాధ్యక్షులుగా బాధమోని శ్రీనివాస్‌గౌడ్, మేకల కాశన్న, గుర్రం రాములు, ప్రధానకార్యదిర్శగా పున్న దినేష్, కోశాధికారిగా ఎలకుర్తి మల్లేష్ ఆడిటర్స్‌గా పోలం లక్ష్మణ్, కాయితి పర్వత్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా కటికర్ల రామలక్ష్మయ్య, పోల వెంకటేష్, నల్లగంతుల వెంకటయ్య ప్రచార కార్యర్శిగా టింగిరికారు శివాజీ, సాంస్కృతిక కార్యదర్శిగా గుర్రం సురేష్, గౌరవ సలహాదారులుగా బూషిపాక వెంకటయ్య, శింకారు శివాజీ, మూడావత్ కృష్ణ, నల్లగంతులు రవి, వావిల్ల సలయ్య, కాస్గుల శ్రీనువాసులును ఎన్నుకున్నారు. ఆలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదులో నాయకులు

దేవరకొండ : దేవరకొండ పట్టణంలో టీడీపీ దేవరకొండ అసెంబ్లీ కో–ఆర్డినేటర్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రసాద్ ప్రారంభించి మాట్లాడారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో టీడీపీ సభ్యత్వ నమోదును విస్తృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసుకల కృష్ణయ్య, నాయకులు వెంకటేశ్వరావు, నీల సుమన్, గార్లపాటి శ్రీను, అమరేందరెడ్డి, కోట్ల జగదీశ్, బ్రహ్మాచారి, రవీందర్‌గౌడ్, వస్కుల రాజేష్, తదితరులున్నారు.

సర్పంచ్‌కు సన్మానం



కనగల్ సర్పంచ్‌ను సన్మానిస్తున్న దుబ్బాక నర్సింహారెడ్డి

కనగల్ : పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి అన్నారు. జాతీయ పంచాయతీ అవార్డు గ్రహీత కనగల్ సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, ఉప సర్పంచ్ పెద్దులును ఆదివారం మండల కేంద్రంలో సన్మానించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లేపల్లి పరమేష్, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు హఫీజ్, వెంకటయ్య, పిన్నపురెడ్డి జాన్‌రెడ్డి, అల్లి సుభాష్, జగతయ్యలు పాల్గొన్నారు.

'మిర్యాల'మార్కెట్‌కు భారీగా ధాన్యం

- ఇప్పటి వరకు 40వేల బస్తాల రాక
- కొనుగోళ్లను ప్రారంభించని అధికారులు
- పడిగాపులు కాస్తున్న రైతన్నలు
- సౌకర్యాలు కల్పించని మార్కెట్ సిబ్బంది
- అకాల వర్షాలతో ఆందోళన



మిర్యాలగూడ మార్కెట్‌యార్డులో నిల్వ ఉన్న ధాన్యం రాశులు

మిర్యాలగూడ : ఆరుగాలం కష్టించి పంటను అమ్ముకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో 1010 సాగు చేయడంతో మార్కెట్‌యార్డు, ఐకేపీ కేంద్రాలు, పీఏసీఎస్ కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్‌లో సుమారు 40వేల బస్తాలను 250మంది రైతులు ఇప్పటికే 20రోజుల నుంచి తీసుకొచ్చి కాపలా కాయాల్సిన దుస్థితి నెలకొంది. ధాన్యం కుప్పలపై రేయింబవళ్లు కాపలా కాయలేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. అధికారులు మాత్రం రేపుమాపు అంటూ కాలం గడుపుతున్నారే తప్పా కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది.

ఆందోళనలో రైతులు

మార్కెట్‌యార్డులో ధాన్యం ఉండడంతో ఎప్పుడు అకాల వర్షాలు వస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పండించిన పంటను కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కేంద్రాల ఏర్పాటు చేసి కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడిసి ముద్దయ్యే పరిస్థితి రైతులు వాపోతున్నారు. ఇలా మార్కెట్‌యార్డులో ధాన్యాన్ని ఎన్ని రోజులు నిల్వ ఉంచాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఆయకట్టుతోపాటు నాన్ ఆయకట్టు ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో ధాన్యం రాశులు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలుగా పేరుకపోయాయి. గతంలో నిర్ణయించిన ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులు నేరుగా ధాన్యాన్ని తరలించి నిల్వ చేస్తున్నారు. అదేవిధంగా మార్కెట్‌యార్డులో రైతులకు అందించాల్సిన సౌకర్యాలు లేవని రైతులు పేర్కొంటున్నారు.

పడిగాపులు కాస్తున్నాం



గత 15 రోజుల క్రితం ధాన్యాన్ని తొసుకొచ్చి పడిగాపులు కాస్తున్నాం. అకాల వర్షాలు పడే అవకాశం ఉంది. కనీసం టార్పాలిన్లు ఏర్పాటు చేయలేదు. ఇక్కడికి వచ్చే రైతులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– జేతిరాం, రైతు, మొల్కలకాల్వ

ధాన్యం తెచ్చి 20 రోజులైంది



ధాన్యం అమ్ముకునేందుకు 20రోజుల క్రితం మార్కెట్‌యార్డుకు తీసుకొచ్చాం. ఇప్పటివరకు కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. అకాల వర్షాలకు ధాన్యం తడిసి ముద్దవుతుందన్న భయంతో ఆందోళన చెందుతున్నాం. తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలి.

– భూక్యా భద్యా రైతు, జాలుబాయితండా

సమష్టిగా బీఆర్‌ఎస్‌ను గెలిపించుకుందాం



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ నేతలు

హాలియా : నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా సమష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించుకుందామని ఆ పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు ఎండలను సైతం లెక్కచేయకుండా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ సమ్మేళనాలు రాష్ట్రంలోనే మొదటిసారి జరిగాయన్నారు. బీఆర్‌ఎస్ శ్రేణులంతా ఒక కుటుంబ సభ్యులుగా ఉండి వచ్చే ఎన్నికల్లో సాగర్‌లో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలని కోరారు. అనుముల మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, పెద్దవూర, తిరుమలగిరి(సాగర్), నిడమనూరు, త్రిపురారం మండలాల అధ్యక్షులు జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్, బహునూతల నరేందర్, పగిళ్ళ సైదులు, నిడమనూరు మండల ఎంపీపీ గౌరవ సలహాదారు బొల్లం రవియాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చెరుపల్లి ముత్యాలు, వెంకటేశ్వర్లు, నాయకులు తిరుమల్, బొమ్మిశెట్టి ఆంజనేయులు, మొగులయ్య, లింగయ్య, కొంగరి రమణయ్య, తుడుం రాకేష్, జానకిరాములు పాల్గొన్నారు.

డ్వాబ్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ పట్టణంలోని డ్వాబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంధుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అంధుల పాఠశాలను మూసివేస్తున్నారనే సమాచారం తెలుసుకుని పూర్వ విద్యార్థులు పాఠశాలకు వచ్చి అప్పటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు గణేశ్, దినేష్‌రెడ్డి, వరుణ్‌లు రూ. 30 వేలు, మిగతావారు కలిపి రూ. 75 వేలను డ్వాబ్ సంస్థకు అందజేశారు. పది మంది కోసం పాఠశాల నడపడం సాధ్యకానందున, ఇప్పటివరకు స్వచ్ఛంద సేవా సంస్థగా నడిపామని, ఇకనుంచి స్వచ్ఛంద సేవా సంఘం అని డ్వాబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పానుగోటి చొక్కారావు, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి పరమేశ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



మాట్లాడుతున్న రాంచందర్‌నాయక్

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ తెలిపారు.ఆదివారం దేవరకొండలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నేరెడుగొమ్ము మండలానికి సంబంధించి ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.184.56కోట్లతో అంబభవాని లిఫ్ట్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు చేరేవిధంగా పార్టీ నాయకులు పనిచేయాలని ఆయన కోరారు. బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు సంబంధించి ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సందేశాన్ని ఆయన కార్యకర్తలకు చదివి వినిపించారు. అనంతరం ట్రైకార్‌చైర్మన్ రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు విజయఢంకా మోగించేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను బీఆర్‌ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మానాయక్, జెడ్పీటీసీ కేతావత్ బాలునాయక్, ముక్కమల బాలయ్య, వైస్ ఎంపీపీ ఆరెకంటి ముత్యాలమ్మరాములు, టీవీఎస్.రెడ్డి, కేతావత్ రవీందర్,కొండల్‌రెడ్డి,పాషా,వడ్త్య బాలు,బిక్కునాయక్,వెంకటయ్య,వేముల రాజు,బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

మాడుగులపల్లి : మండలంలోని బొమ్మకల్లు గ్రామానికి చెందిన కొమ్ము జానయ్య (75) శనివారం రాత్రి కేతేపల్లి మండలం బండకిందగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కుటుంబంలో ముగ్గురికి గాయాలయ్యాయి. బాధిత కుటుంబాన్ని ఆదివారం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రూ. పది వేలు ఆర్థికసాయంగా అందించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు, స్థానిక సర్పంచ్ వెంకట్‌రెడ్డి రూ. ఐదువేల చొప్పున సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబయ్య, కేసాని పూర్ణయ్య, వార్డు సభ్యులున్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు



దుబ్బతండాలోని విశ్వాసర పరిచర్య ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



వేములపల్లి : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



కొండమల్లేపల్లిలో..

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని బాపూజీనగర్ సమీపంలో గల దుబ్బతండలోని హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చిలో ఈస్టరు సందర్భంగా 72 గంటల పాటు నిర్వహించిన ఉపవాస దీక్షలు ఆదివారం ముగిశాయి. ఈ ముగింపులో భాగంగా ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ధీరావత్ హన్యానాయక్, రమాబాయి, డేవిడ్, సుధారాణి, శ్రీనివాస్, మంగా, సైదానాయక్, కవిత పాల్గొన్నారు.

కేక్‌ల పంపిణీ

పట్టణంలోని ఆర్‌సీఎం చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగలో భాగంగా చర్చికి వచ్చిన వారందరికీ కేక్‌లను మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేపాల శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబు, చర్చి ప్రముఖులు రాజేందర్, మట్టయ్య, చిన్నప్ప, మర్రి జోజి, రవికుమార్, కిరణ్‌కుమార్, అజయ్‌కుమార్, వినయ్, సందీఫ్, క్రాంతి, కార్తీక్, చరణ్, రాము, నాని, కల్యాణ్, మురళియాదవ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని సీఎంబీ జాయిన్ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ ఆచార్య చాగంటి శ్రీ సిలువగంటి ఆరాధనలో పాల్గొని ఈస్టర్ సందేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కాపరి రెవరెండ్ కె.వేణు, చర్చి చైర్మన్ ఎస్‌ఎస్.సుందర్‌రాజ్, డానియల్, సంపత్‌రాజ్, అభిషేక్, జాన్, కేఆర్.నిత్యానందం, సాలమన్, అదృష్టరావు, ఐడి.ప్రసన్నకుమార్, విజయ్‌కుమార్, జీవరత్నం, శైలేష్, పిజె.శాంసన్, సుందర్, జాన్స్, దేవదాసు, వైఎస్.కరుణాకర్, బత్తుల అమర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలోని షాలోం ఆశ్రమ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మేలింగి ఆషేర్ క్లారిటన్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధనలు, సూక్తులు వినిపించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈస్టర్ పండుగ విశిష్టతను పాస్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ మేలింగి రత్నం ఉన్నారు.

వేములపల్లి : మండలంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చిలో ఆదివారం ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా రెవ మైదం ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. ప్రపంచ మానవాళి శాంతి సమాధానంతో ఉండాలి అంటే క్రీస్తు మార్గంలో ప్రజలంతా కలిసి నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుట్టల ఇమాన్యుయేల్, సామ్యేల్ జాన్సన్, సాల్మన్‌రాజు, జాన్ ఇశ్రాయేల్, డానియేల్, జాన్, వెంకటరత్నం, ధర్మయ్య, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



దేవరకొండ : చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



మిర్యాలగూడ టౌన్ : కేక్‌లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్

మొగిలయ్య దంపతులకు సన్మానం



మొగిలయ్య దంపతులను సన్మానిస్తున్న యాదవ సంఘం ప్రతినిధులు

కేతేపల్లి : బలగం సినిమా క్లైమాక్స్‌లో కన్నీళ్లు పెట్టించేలా పాట పాడిన బుడగ జంగాల కళాకారులు పస్తం మొగిలయ్య–కొమురమ్మ దంపతులను కేతేపల్లి మండలానికి చెందిన అఖిల భారత యాదవ సంఘం నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. వరంగల్ పట్టణంలో నివాసం ఉంటున్న మొగిలయ్య దంపతులను కలిసి సన్మానించి ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కేతేపల్లి మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్య యాదవ్, సర్పంచ్ జటంగి ముత్తమ్మ, బడుగుల శేఖర్‌యాదవ్, సుభాష్‌యాదవ్ పాల్గొన్నారు.

మీరే నా బలగం.. మళ్లీ దీవించండి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ఒక్కసారి అవకాశం ఇవ్వడంతో గతంలో ఏ ఎమ్మెల్యే చేయనంత అభివృద్ధి చేసి నల్లగొండ రూపురేఖలు మారుస్తున్నానని, మీరే నా బలగం.. నా బలం మరోసారి దీవించండి అని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. రూ. 1200 కోట్లు తెచ్చి నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నానని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న అభివృద్ధి పనులు 30 శాతం పూర్తయ్యాయని, మిగతా పనుల పూర్తికి మరో రెండేళ్ల సమయం పట్టనున్నందున, పనులు చేయడానికి తనకు మరోమారు అవకాశం ఇవ్వాలన్నారు. మే ఒకటి నుంచి మీ (ఎమ్మెల్యే) బిడ్డ ఇంటింటికి వస్తాడని, ఏ సమస్య ఉన్నా తీరుస్తానని తెలిపారు. జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని పార్టీలు మతాలు, కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వస్తున్నాయని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. నల్లగొండను అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ చెక్కులను ఎమ్మెల్యే, జెడ్పీ పంపిణీ చేశారు. అంతకు ముందు పెద్ద గడియారం సెంటర్ నుంచి భారీ ర్యాలీగా రెడ్డి హాస్టల్‌కు చేరుకున్నారు. ఈ సమ్మేళనంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, కటికం సత్తయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సుంకరి మల్లేష్‌గౌడ్, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆలకుంట్ల నాగరత్నంరాజు, అభిమన్యు శ్రీనివాస్, పంకజ్‌యాదవ్, ఎంపీపీ కరీంపాషా, జమాల్‌ఖాద్రీ, కొండూరు సత్యనారాయణ, మాలె శరణ్యారెడ్డి, బోనగిరి దేవేందర్, ఎడ్ల శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, సమి, బోయినపల్లి శ్రీనివాస్ పున్న గణేశ్, ప్రదీప్‌నాయక్, అంజిబాబుయాదవ్, దుబ్బ రూప, జయప్రద, పసల శౌరయ్య, పూజిత శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లింపునకు రాయితీ

- మున్సిపాలిటీల్లో 5శాతం ఇవ్వనున్న ప్రభుత్వం
- ఈనెల 30వ తేదీ వరకు అవకాశం




మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల చెల్లింపుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. 2023–2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లించే వారి ఐదుశాతం రాయితీ కల్పించింది. ఈ అవకాశం ఈనెల 30వ తేదీ వరకు అమలులో ఉంటుంది. సీడీఎంఏ అధికారులు ఈ మేరకు మున్సిపాలిటీలకు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపాలిటీలోని బిల్లు కలెక్టర్‌లు వార్డుల వారీగా వెళ్లి పన్ను వసూలు చేయడంలో నిమగ్నమయ్యారు. అయితే ఈ పథకం వర్తించాలంటే గతేడాది బకాయిలు పూర్తిగా చెల్లించి ప్రస్తుతం ముందస్తు చెల్లించే వారికి వర్తింస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

వసూళ్లపై ప్రత్యేక దృష్టి

మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరుల్లో సింహాభాగం ఆస్తి పన్ను ద్వారానే లభిస్తుంది. సీడీఎంఏ కార్యాలయ శాఖ వంద శాతం పన్నులను వసూలు చేయాలని ఆదేశాలు జారి చేసింది. దీంతో మున్సిపల్ శాఖ పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిని సారించింది. పన్నుల వసూళ్లకు వార్డుల వారిగా బిల్ కలెక్టర్లతో పాటు ప్రత్యేక సిబ్బంది ద్వారా వసూలు చేస్తుంది. అయితే మున్సిపాలిటీలో 48వార్డులుండగా వీటి పరిధిలో 23వేల 556 అస్సెస్మెంట్‌లు ఉన్నాయి. వీటిని నుంచి ఆస్తి పన్ను రూ.26 కోట్ల79లక్షల57 వేల డిమాండ్ ఉండగా శనివారం నాటికి సుమారు రూ.12 కోట్ల వరకు వసూలైంది. ఇందులో ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.2కోట్ల 57లక్షల32వేలు రావాల్సి ఉండగా రూ.24లక్షల వసూలైంది. కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల నుంచి రూ.2కోట్ల 25లక్షల 8వేలు డిమాండ్ ఉండా రూ.కోటీ84లక్షల 78వేలు మాత్రమే వసూలయ్యాయి. ఇదిలా ఉంటే మున్సిపాలిటీలో ఆస్తి పన్ను సకాలంలోచెల్లించాలని చెత్త తరలింపు వాహనాల్లో మైకుల ద్వారా ప్రచారం చేపడుతున్నారు. వందశాతం వసూలు చేసే పనిలో నిమగ్నమయ్యారు.

సద్వినియోగం చేసుకోవాలి



మున్సిపాలిటీలో 5శాతం రాయితీతో పన్నులను చెల్లించేందుకు ప్రభుత్వం మరో అవకాశాన్ని కల్పించింది. ఆ దిశగా మున్సిపల్ శాఖ వారు వసూళ్లపై ప్రత్యేక దృష్టిని సారించారు. ప్రధానంగా వార్డుల్లో చెత్త వాహనాలకు ఏర్పాటు చేసిన మైకుల ద్వారా ప్రతి రోజు ప్రచారం చేస్తున్నాం. ఈ నెల చివరిలోగా సాధ్యమైనంద త్వరగా వసూలు చేసే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. పన్నులను సకాలంలో చెల్లించి అభివృద్ధికి సహకరించాలి. బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

– రవీందర్‌సాగర్, కమిషనర్, మిర్యాలగూడ

కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

రామగిరి(నల్లగొండ) : గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువత ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. నర్రా రాఘవరెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా తిప్పర్తిలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు రాఘవరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పీటీసీ ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, అశోక్‌రెడ్డి, భీమగాని గణేశ్, ఆకిటి లింగయ్య, పుల్లెంల శ్రీకార్, గంటికంపు రమణయ్య, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

చండూరు : వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఊశయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు, ఉపాధి హామీ పథకంలో పనిచేసిన వారికి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తలారి ముత్తయ్య, నకరకంటి యాదయ్య, రాసాల రమేష్, బద్దుల లింగయ్య, కాటపల్లి శ్రీను, జక్కలి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.